తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
17 జనవరి 2025
పేజీలు : 08

# యువత క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలి..

◆ క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం.. ◆ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..




**గోదావరిఖని, జనంసాక్షి :**
యువత క్రీడలు పట్ల అసక్తి పెంచుకోవాలనీ, క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం పెరుగుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరు కంటి చందర్ అన్నారు.శుక్రవారం జనగామ 9వ డివిజన్‌లో నిర్వహించిన కోరుకంటి ప్రిమియర్ లీగ్ ముగిసాయి.ప్రధాన కార్యక్రమం ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ క్రికెట్ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి ఖని స్టార్ టీంకు 20 వేలు, రెండవ బహుమతి కింగ్స్ 8 టీంకు 10 వేల 3వ బహుమతి బద్రిపల్లి టీంకు 5 వేలు బహు మతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ఆడటం వ్లులంగా మానసిక ఉల్లసం కలుగుతుందని యువత క్రీడలు ఆడటం తమ అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు పోందే అవకాశాలున్నాయన్నారు. రామగుండం నియోజకవర్గంలోని క్రికెట్ క్రీడకారులను తమ వంతుగా ప్రోత్సాహం అందిస్తున్నమని తెలిపారు.



# ఐ.బి.కాలనీ సందర్శించిన జీఎం లలిత్‌కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ఐ.బి.కాలనీలోని టి2 క్వార్టర్స్‌ను సింగరేణి ఆర్‌జీ-1ఏరియా జీఎం లలిత్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఐ.బి.కాలనీ టి2 క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యల గురించి స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు..విజ్ఞప్తుల మేరకు గతంలోనే సందర్శించడం జరిగిందన్నారు.కానీ,కొంత ఆలస్యం జరిగిందని ఇచ్చట నెలకొన్న సమస్యల గురించి త్వరలోనే పరిష్కారం కనుకొనగలమని తెలిపారు.గతంలో వేసిన రోడ్డు మరమ్మత్తులు చేయటానికి పనులు చేపడుతామని,మురుగునీటి డ్రైనేజి వ్యవస్త, మంచినీటి సౌకర్యం కొరకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ సందర్భంగా జీఎం సివిల్ అధికారులకు గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆదేశాలు జారీ చేసారు.

ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సివిల్ సూపర్‌వైజర్ రాంచందర్, సెక్యూరిటి ఆఫీసర్ వీరారెడ్డ్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేష్, అక్బర్‌అలీ,తదితరులు ఉన్నారు.

# ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి..

◆ పదోన్నతి మరింత బాధ్యత పెరుగుతోంది..
◆ పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా పనిచేస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ కార్యాలయంలో అభినందించారు. పదోన్నతి పొందిన వారికి ర్యాంక్ చిహ్నంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్‌శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,ఏఆర్ ఏసీపీ పి.ప్రతాప్, సుందర్ రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

# 20 వ డివిజన్ లో పర్యటించిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

◆ఆరెపల్లిలో పలు అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనులను తనిఖీ చేసిన కమీషనర్
◆అభివృద్ధి పనుల వేగవంతం, పారిశుధ్యం పై అధికారులకు ఆదేశాలు జారీ




**కరీంనగర్ బ్యూరో, జనవరి 16 (జనంసాక్షి) :**
కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు ఉదయం 20 వ డివిజన్ లో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పర్యటించారు. ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కార్పోరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యతో కలిసి ఆరెపల్లిలో కాలనీలలో పాదయాత్ర చేశారు. స్థానికంగా కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం డివిజన్ లోని పారిశుధ్యం పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అభివృద్ధి పనులు వేగవంతం, డివిజన్ పరిశుభ్రత పై అధికారులకు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... 20 వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు చేసేందుకు ప్రపోజల్ ఉన్న వాటికి ఎస్టిమేట్ చేసి సమర్పించాలన్నారు. మరో వైపు ఆరెపల్లిలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగేలా ఎస్సైలు, జవానులు చర్యలు తీస్కోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు డివిజన్ లలోని ఓపెన్ డ్రైనేజీల్లో సిల్టును తొలగించాలన్నారు. డ్రైనేజీల వెంబటి ఉన్న కలుపు మొక్కలు, చెత్త చెదారం లేకుండ శుభ్రం చేయాలని కోరారు. డివిజన్ లో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయడంతో పాటు తడి, పొడి చెత్త సెగ్రిగేషన్ తప్పకుండ చేసేలా అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. డివిజన్ రోడ్లను ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్మికులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డీఈ వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ , ఎస్సైలు, జవానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు సకాలంలో చెల్లించాలి

## ఈ నెల 19వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలను విజయవంతం చేయండి : బి.మల్లేష్

బోధన్, జనవరి 16 ( జనంసాక్షి ) :
2025 జనవరి 19వ తేదీన మహబూబాబాద్ జిల్లాలోని పెరాల కట్టయ్య భవన్ లో జరిగే తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలకు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం నాడు బోధన్ పట్టణంలోని పాన్ గల్లీలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభలకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో సుమారు 60,000 మంది కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస వేతనాలు సకాలంలో రాక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, 2016లో దేశ అత్యున్నతమైన న్యాయస్థానము సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు నిచ్చినప్పటికీ దాన్ని కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో పది సంవత్సరాలు పరిపాలన చేసిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని తీవ్రంగా తీయబట్టారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజేషన్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నుండి ఇక్కడ చేసిన పీఎఫ్ ఈఎస్ఐ సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులకు రావాల్సిన బెనిఫిట్లను పొందలేకపోతున్నారని వీటన్నింటి గురించి మహాసభలో చర్చించి, భవిష్యత్తు కర్తవ్యాలను



రూపొందించుకొని ముందుకు పోవలసి ఉంటుందని కావున 19న జరిగే మహాసభకు అధిక సంఖ్యలో కార్మికులు తరలిరావాలని బి. మల్లేష్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి మల్లేష్ తో పాటు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జి. సీతారాం, మున్సిపల్ కార్మికులు బుర్రోళ్ళ గంగారామ్, కొండలవాడి గంగామణి, టీ. లాలయ్య, బి. పోషవ్వ, చిన్న గంగవ్వ, డి. సావిత్రి, బాయవ్వగారి పోచవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్ - 4 విజేత

## చత్రపతి శివాజీ యూత్ -రన్నర్ గా కల్దుర్కి సీనియర్ జట్టు

బోధన్, జనవరి 16 ( జనంసాక్షి ) :
గత కొన్ని రోజులుగా సాలూర మండల కేంద్రంలో జరుగుతున్న సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్ - 4 విజేతగా చత్రపతి శివాజీ యూత్ జట్టు విజేతగా నిలిచింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ ఆధ్వర్యంలో సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -4 పేరుతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెట్ పది రోజుల పాటు రసవత్తరంగా సాగింది. గురువారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్ లో కల్దుర్కి,సాలూర టీమ్ లు తలపడ్డాయి. ఫైనల్ గా సాలూర ఛత్రపతి టీమ్ సభ్యులు విజేతలుగా నిలిచారు. కల్దుర్కి టీమ్ ద్వితీయ స్థాయిలో నిలిచింది. ఛత్రపతి క్రికెట్ టీమ్ కు కప్ తో పాటు 22,222/-ల నగదు బహుమతి, కల్దుర్కి టీమ్ కు 11,111/-ల నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన తహశీల్దార్ శశిభూషణ్ మాట్లాడుతూ, యువకులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని కావున వాటి స్ఫూర్తితో ముందుకుసాగి భవిష్యత్ లో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అల్లె



జనార్దన్, సహకార సంఘం కార్యదర్శి బసవంతరావు పటేల్, పిఆర్టియూ మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్తెపు శంకర్, అల్లె రమేష్, సురేష్ పటేల్, నాగరాజు, బుద్దె లక్ష్మణ్, మందర్న రవి, ప్రకాష్ పటేల్, కన్నె సాయి రెడ్డితో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# హజ్రత్ సయ్యద్ హాజీ దర్గాను దర్శించుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్, జనవరి 16
( జనంసాక్షి ) : బోధన్ మండలం సంగం గ్రామ శివారులోని ఆస్థాన హజ్రత్ సయ్యద్ హాజీ దర్గాను గురువారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ మేరకు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలు అభివృద్ధి బాటలో పయనించాలని ప్రార్థించారు. ఆయన వెంట టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, మైనార్టీ నాయకులు ఉన్నారు.





# హలో మాదిగ చలో జగిత్యాల

## ఈ నెల 24 న జగిత్యాలలో సన్నాహక సమావేశం..

రాయికల్ జనవరి 16 (జనంసాక్షి):
రాయికల్ పట్టణం లోని స్థానిక వీ ఎస్ గార్డెన్ లోఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం స్థానిక మండల సమావేశం నిర్వహించారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష డప్పు లతో హైదరాబాద్ మహా నగరంలో ఫిబ్రవరి 7 న భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగు తుందని ఇట్టి కార్యక్రమానికి వేలాది గా తరలి వచ్చి విజయవంతం చేయడానికి ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ రానున్నారని ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు, మాదిగ మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బొనగిరి కిషన్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్ నియోజకవర్గ ఇంచార్జి పోడేటి సునీల్ మండల అధ్యక్షులు దోబ్బేల వేణు గోపాల్ మండల అధికార ప్రతినిధి పాలెపు సురేష్,మాజీ ఉప సర్పంచ్ భాపురపు నర్సయ్య సీనియర్ నాయకులు తలారి రాజేష్,ఉద్యోగ సంఘం నాయకులు బొల్లె చిన్నయ్య మాదిగ సంఘం లింగపల్లి రాజేష్ ,దులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యం కాని భూములు క్షేత్రస్థాయిలో పరిశీలన

## మండల వ్యవసాయ అధికారి ఎండి.ఖాదర్ హుస్సేన్..

జమ్మికుంట, జనవరి 16 (జనం సాక్షి):
జమ్మికుంట మండలంలోని సైదాబాద్, విలాసాగర్ గ్రామాల పరిధిలో గురువారం వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి



పంట సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించిన పంట సాగు యోగ్యం కాని భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానం చేయడం జరుగుత%శీ%దని తెలిపారు. అలాగే రేపు మడిపల్లి, బిజిగిరి షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో వ్యవసాయ రెవెన్యూ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..



మల్లాపూర్ జనవరి16 (జనంసాక్షి)
మల్లాపూర్ మండలంలోని కేరళ రాష్ట్రానికి చెందిన శారదా మందిర్ రాజప్పన్ రాజేష్ తండ్రి రాజప్పన్ అను వ్యక్తి మల్లాపూర్ గ్రామంలో నివాసము ఉంటూ కొత్త దామరాజ్ పెల్లి కేరళ హై స్కూల్ లో టీచర్ గా పని చేస్తూ ఉన్నాడు అతనికి 12 సంవత్సరాల క్రితం వివాహం అయినది పిల్లలు పుట్టనందున భార్యాభర్తల మధ్య గొడవ జరిగి వేరువేరుగా ఉంటున్నారు. ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని మనస్థాపం చెందేవాడు తనకు పిల్లలు పుట్టలేదని భార్య గొడవ పెట్టి విడిచిపెట్టి వెళ్లిపోయిందని తన జీవితంపై విరక్తి చెంది 14.01.2025 సాయంత్రం మూడున్నర గంటలకు తన నివాసం ఉంటున్న ఇంటి నుంచి బయటకు పోయి ఎస్టి గురుకుల మినీ పాఠశాల వెనుక వైపు దుబ్బగట్టు ఏరియాలో మోతుకు చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు తన ఆచూకీ కోసం వెతకగా ఈరోజు 16.01.2025 రోజున ఉదయం 10 గంటల సమయంలోదుబ్బగట్టు ప్రాంతంలో మోదుగ చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు అని దరఖాస్తు ఇవ్వగా ఎస్సై కే రాజు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అసలైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు**



కమాన్ పూర్ (జనంసాక్షి):
అసలైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ పై క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ సర్వేలో కమాన్ పూర్ తాసిల్దార్ వాసంతి, గిరిదవారి స్రవంతి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ జనవరి16 (జనంసాక్షి)
మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం రోజున పరామర్శించారు మండల కేంద్రమైన మల్లాపూర్ లోని మాట్ల గంగాధర్ తండ్రి ఏనుగు నరసయ్య ఏనుగు కొండయ్యల తండ్రి ఇదే మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన వాకిటి భూమారెడ్డి తండ్రివాకిటి నర్సయ్య చింతలపల్లి ముత్తన్న మండలంలోని సాతారం గ్రామానికి చెందిన పాటుకూరి మోహన్ రెడ్డి తల్లి పాటుకూరి చిన్నమ్మలు ఇటీవల మరణించగా మృతుల స్వగృహాలలో ఆయ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూంద్ర శ్రీనివాసరెడ్డి సి డి సి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి వాకిటి భూమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడుపుల నరసయ్య మరిపెల్లి మల్లయ్య చెక్కపల్లి కిషన్గౌడ్ కొప్పెర చిన్న హనుమంతు పాటకూరు బాపురెడ్డి తదితరులు ఉన్నారు

## పి.ఆర్.టీ.యు.గంగాధర మండల కమిటీ ఎన్నిక

గంగాధర జనవరి16 (జనంసాక్షి)
పిఆర్టియు టీజి ఉపాధ్యాయ సంఘం గంగాధర మండల అధ్యక్షుడిగా మొగిలి కాంతయ్య.ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల ప్రశాంత్.లను నియమిస్తూ పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్.ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డిలు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పి.ఆర్.టి.యు టీజి గంగాధర మండల అధ్యక్షునిగా ఎన్నికైన మొగిలి కాంతయ్య.మండలంలోని తాడిజెర్రి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్నారు.ఇరుగురాల ప్రశాంత్. గర్శకుర్తి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ గా విధులు నిర్వర్తిస్తున్నారు.నూతనంగా ఎన్నికైన గంగాధర మండల శాఖను పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాతూరి రాజ్ రెడ్డి.గంగాధర మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఆర్టియు టిజి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోమటి శ్రీనివాస్.రాష్ట్ర ఉపాధ్యక్షులు చిందం రమేష్.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్.జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల మహేందర్.మొగిలి శ్రీనివాస్.జిల్లా కార్యదర్శులు చొల్లూరి రామకృష్ణ, కె.సుమ మరియు గంగాధర మండలంలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



## డ్రాప్ అవుట్ విద్యార్థులను బడిలో చేర్పించాలి

నాగిరెడ్డిపేట,జనవరి 16 జనంసాక్షి.
మండలంలోని మెట్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో బడి ఈడు విద్యార్థులపై సోమవారం విద్యాశాఖ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు రాజయ్య, కృష్ణస్వామి సర్వే నిర్వహించారు. మెల్లకుంట తండా గ్రామానికి చెందిన లకావత్ శంకర్ కూతురు సంధ్య ఏడో తరగతి పూర్తిచేసి బడికి వెళ్లకుండా ఇంటివద్దనే ఉండటాన్ని గుర్తించి వెంటనే బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తప్పనిసరిగా విద్య బోధన చేయాలని కోరారు.విద్యార్థులు చదువుకునే విధంగా తల్లిదండ్రులు అవకాశం కల్పించి వారి భవిష్యత్తును కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా పథకం కోసం వ్యవసాయ భూముల సర్వే

చిగురుమామిడి, జనవరి 16(జనంసాక్షి)
రైతు భరోసా పథకం లో భాగంగా 16 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వ్యవసాయం చేస్తున్న భూములను మరియు వ్యవసాయ యోగ్యం కాని భూములను క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు. ఇందులో భాగంగా గురువారం రోజున మండలంలోని ముల్కనూర్, కొండాపూర్ మరియు ఇందుర్తి గ్రామాలలో భూముల సర్వే నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, రైతు భరోసా పథకానికి అర్హులైన వారి తుది జాబితాను ప్రభుత్వానికి అందజేస్తామని వారు తెలిపారు.ఈ సర్వే కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజులనాయుడు, రెవెన్యూ అధికారులు అరుణ్ కుమార్, తారామణి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రణయ్, సాయి, సతీష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రథయాత్రకు తరలిన మాదిగలు



బోధన్, జనవరి 16 ( జనంసాక్షి ) :
ఫిబ్రవరి 7వ తేదీన హైద్రరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష డప్పుల, వేయి గొంతుకల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేపడుతున్న రథయాత్ర గురువారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించింది . దాంతో ఈ రథయాత్రలో పాల్గొనడానికి సాలూర మండలానికి చెందిన దండోర సంఘం నాయకులు డప్పులతో తరలివెళ్లారు .లక్ష డప్పుల వేయి గొంతుకల కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుభాష్,రవి,మరయ్య, లింబయ్య, సంతోష్, సాయిలు,పీరయ్య,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ వైస్ ఛాన్సలర్కు మాజీ జెడ్పిటిసి వినతి



నాగిరెడ్డిపేట,జనవరి 16 జనం సాక్షి..
మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తరలించవద్దని గురువారం నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి రాజేంద్రనగర్లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ అల్దాస్ జానయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 2015లో తెరాస ప్రభుత్వం నిజామాబాద్,కామారెడ్డి, మెదక్ జిల్లాల విద్యార్థులకు వ్యవసాయ విద్యను అందించాలని సదుద్దేశంతో వ్యవసాయ పాలిటెక్నిక్ కలశాలను ఏర్పాటు చేస్తే ఇప్పుడు కళాశాలను సిద్దిపేట జిల్లా తోర్నాలకు తరలించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు జిల్లాల విద్యార్థుల భవిష్యత్తును పాడు చేయవద్దని కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాలను ఏర్పాటు చేసి కళాశాల తగలకుండా తగిన ఏర్పాటు చేయాలని కోరారు.



## రైతు భరోసాకు అనర్హుల గుర్తింపు క్షేత్రస్థాయిలో సర్వే..

పిట్లం,జనవరి16,(జనం సాక్షి)
మండల కేంద్రంలో గురువారం సాగు చేయని భూములను క్షేత్రస్థాయి పర్యాటనలలో గుర్తించి వారికి రైతు భరోసా పథకానికి అనర్హులుగా తొలగించడానికి,ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించినట్లు తహసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సర్వే చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు.ఈ సర్వే ఈనెల 16వ తేదీన మొదలుపెట్టి,21వ తేదీ నుండి24 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధిక వామన్ రావు,మండల వ్యవసాయ అధికారిని కమల,గిర్దవర్ శీతల్,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బోరు బావుల మరమ్మత్తులు చేయాలి

నిజాంసాగర్ జనవరి 16 (జనంసాక్షి)
నిజాంసాగర్ మండలంలోని మల్లూరు తాండ పంచాయతీ నందు సింగల్ ఫేస్ బోరు మోటర్లు చెడిపోయి నెలలు గడుస్తున్నా బాగు చేయడం లేదని తాండావాసులు తెలిపారు. వేసవికాలం సమీపిస్తుండటంతో నీటి ఎద్దడిని ఎదుర్కోవాలంటే ముందుగానే బోరు మోటార్లను బాగు చేసి నీటిని అందించాలని తాండవాసులు తెలిపారు. సర్పంచు ల పదవీకాలం పూర్తయి ఏడాది గడుస్తుండడంతో తండాలో అభివృద్ధి పనులు జరగడం లో జాప్యం ఏర్పడుతుందని తండావాసులు వాపోయారు. ఈ విషయంపై జనం సాక్షి పత్రిక ఎంపీడీవో గంగాధర్ ను వివరణ కొరగా రెండు మూడు రోజుల్లో మోటారు ను బాగు చేసి తండావాసులకు నీటిని అందిస్తామని తెలిపారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి శ్రేణులు..

**తంగళ్ళపల్లి, జనవరి 16 (జనంసాక్షి):**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కు మండల బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలానికి వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ ఎమ్మార్ ఈజీఎస్ నిధులు ఒక కోటి 75 లక్షలు కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేయడానికి హర్షిస్తూ ఆయన చిత్రపటానికి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఇటుకల రాజు మహేందర్, ప్రధాన కార్యదర్శి కాళీ చరణ్, మండల మహిళా అధ్యక్షురాలు కోడం భవిత,%దీజేవీ% మండల అధ్యక్షుడు వినయ్, అరుణ్, అమర్, శీను ,మల్లేశం, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నాగిరెడ్డిపేట,జనవరి 16 జనంసాక్షి.
మండలంలోని మెల్లకుంట తాండ గ్రామంలో ఎస్ఎస్టి (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్)స్వచ్ఛంద సంస్థ మరియు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎస్.ఎస్టి స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ చేయటం జరిగింది.అనంతరం ఎస్.ఎస్.టి స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ మనం మన ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత,ప్రజలందరూ,మనం సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని,మన మరియు మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని,ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా,బ్యాంకులలో పొదుపు చేయాలని,బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని,వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చుకోవచ్చునని వీటితోపాటు మనకు ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలని,మరియు ప్రజాప్రయోజత పథకాలైనా %ళామీదీ ఢ ౹ావీజీజీదీ%,అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన,పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవటం ద్వారా మనం ఉన్నా లేకున్నా మన కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాగా ఉంటాయని తెలిపారు.అలాగే నాణేల నాన్యత,మన్నిక మరియు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మన్,బ్యాంకింగ్ బ్యాంకులలో అందించేటటువంటి సేవలపై అవగాహన కలిగించేందుకు, లింగంపేట,ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట మండలాలలోపనిచేస్తున్నారు.వీటితోపాటు సైబర్ నేరాల పట్లప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అనవసరమైన లింకులను ఓపెన్ చేయొద్దని, మరియు ఓటీపీలను ఎవరితో చెప్పకూడదని,తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్స్ మన్నె క్రిష్ణ,జోడు లక్ష్మణ్,గ్రామ మాజీ సర్పంచ్ వసురాం,గ్రామ పెద్దలు మాల్యానాయక్,దేవిసింగ్, రౌజ్య,రెడ్య,రవి,తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందించిన ఎల్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 16 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి అందుకున్న ముస్తాబాద్ స్పోర్ట్స్ క్లబ్ రెండవ బహుమతి రామలక్ష్మణ పల్లె పోటీల్లో విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రైజ్ మనీ ని అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి .ఆటలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది.పిల్లలకు చదువుతో పాటు ఆటలకు సైతం అలవర్చాలి.వాలీబాల్ ఆటలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా ఎదిగి జిల్లా పేరుతో పాటు గ్రామ పేరును కూడా ఉన్నత స్థానంలో ఉంచాలి.గెలిచినా వాళ్ళు గొప్పోల్లు కాదు. ఓడిన వాళ్ళు తక్కువ కాదు..ఆటల్లో గెలుపోటములు సహజం క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహించడంలోకాంగ్రెస్ప్రభుత్వంఎప్పుడు, ముందుటుంది.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు క్రీడాకారులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు నాయకులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లల గుర్తింపు..



నిజాంసాగర్ జనవరి 16 (జనంసాక్షి)
మండలం లోని జడ్పిహెచ్ఎస్ అచ్చంపేట్ కాంప్లెక్స్ పరిది లోని మాగి హేబిటేషన్ పరిధిలోగురువారం నాడు బడి బయట పిల్లలను గుర్తించి పాటశాల లో చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా సి ఆర్ పి శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం. మండల విద్యాధికారి పర్యవేక్షణలో బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకుండా బడిలోనే ఉండేలా వారిని గుర్తించి బడిలో చేర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగా ఈరోజు మాగి గ్రామంలో 9వ తరగతి చదువుతూ మధ్యలో బడిమానవేసిన విద్యార్థిని గుర్తించడం జరిగిందన్నారు. ఆ విద్యార్థినినీ సంక్రాంతి సెలవుల అనంతరం స్థానిక నిజాంసాగర్ కస్తూర్బా బాలిక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కాంప్లెక్స్ పరిధిలోని అన్ని హాబిటేషన్లో ఈనెల 30 తారీఖు వరకు కొనసాగుతుందన్నారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు విద్యను మానివేసిన వారికి ప్రత్యేకంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యలో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 5 నుంచి 14 సంవత్సరాల లోపు విద్యార్థులను గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. కావున బడి ఈడు పిల్లలను తమ తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాగి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమీనా బేగం పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వే



**నిజంసాగర్ జనవరి 16 (జనంసాక్షి)**
మండలంలోని బంజేపల్లి, బూర్గుల్, గన్కుల్, గ్రామ పంచాయతీలలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వేను గురువారం నాడు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి, ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో ప్రజలకు నూతన రేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించినందున అభ్యర్థుల నుండి వచ్చిన అప్లికేషన్ లను వెరిఫికేషన్ చేసి లబ్ధిదారుల జాబితాను సరి చేస్తున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి కళాసంఘాల సమాఖ్య..

**- 30వ వార్షికోత్సవ వేడుకల సమీక్ష..**



గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో గోదావరి కళా సంఘాల సమాఖ్య 30వ వార్షికోత్సవ వేడుకల గురించి సమీక్ష సమావేశాన్ని సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ కళాసంఘాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను కూడా ఆహ్వానించాలని, కళారూపాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించాలన్నారు. గతంలో సమాఖ్యలో పని చేసిన కళాకారులను అన్ని కళాసంఘాలను ఉత్సవాలకు ఆహ్వానించాలని, వ్యవస్థాపక సభ్యులను ఘనంగా సన్మానించాలని, ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి కళాకారునికి ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందించాలని, భోజన వసతి కూడా కల్పించాలన్నారు. ఈనెల చివరి వారంలో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. మరొక సమావేశంలో అన్ని విషయాలపైన తుదినిర్ణయం తీసుకుంటామని అధ్యక్షులు కనకం రమణయ్యతో పాటు కమిటీ తెలిపింది. ఈ సమావేశంలో కాశిపాక రాజమౌళి, సోగాల వెంకటి, మాధరి శ్రీనివాస్, గద్దల శషిభూషణ్, నాగుల శ్రీనివాస్, మేకప్ అంజన్న, రేణిగుంట్ల రాజమౌళి, అట్ల జగ్గయ్య, పోతుల చంద్రపాల్, ఒడ్డేపల్లి సంతోష్, ఠాగూర్ ధన్‌సింగ్, కాసర్ల పోచమల్లు, లెల్లెల వెంకటేశ్వరరావు, కొత్వాల్ రాజయ్య, బీరుక లక్ష్మణ్, కళాకారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శిస్తే సహించేదిలేదు

- **అభివృద్ధి అంటే ప్యాలెస్ కట్టుకోవడం కాదని రవిశంకర్ గుర్తుంచుకోవాలి**
- **మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**

రామడుగు(జనంసాక్షి):
ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శిస్తే గుడ్డలూడదీసి కొడతామని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడగొండ నర్సింగ్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య హెచ్చరించారు. గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సరైన న్యాయం జరగాలన్న సదుద్దేశంతో సిఐ,ఎస్ఐ, తాసిల్దార్ పోస్టులను పారదర్శకంగా ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకే దక్కుతుందన్నారు. దళితబంధు పథకంలో ఆర్థిక సహాయాన్ని అర్హులకు అందకుండా చేసి, మధ్యవర్తుల ద్వారా కమిషన్లు వసూలు చేసి అనర్హులకు కట్టబెట్టిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అని దుయ్యబట్టారు. చొప్పదండి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని, గ్రామాల్లో తిరగకుండా అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎల్లారెడ్డిపేట, జనవరి 16, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా కాసు శ్రీనివాస్‌రాజు, ఎదురుగట్ల ముత్తయ్యలను ఎన్నుకోగా అధ్యక్షులుగా గౌరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఒగ్గు బాలరాజుయాదవ్, కందుకూరి రవి, ప్రధాన కార్యదర్శిగా శ్యామంతుల అనిల్, కార్యదర్శులుగా శ్రీరామోజీ శేఖర్, కట్టెల బాబు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీరామోజీ ప్రవీణ్, కులేరి కిషోర్, కోశాధికారిగా మహమ్మద్ లతీఫ్, ముఖ్య సలహదారుడిగా బండారి బాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరి శంకర్ మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు కావడం సంతోషకరమని, అధ్యక్షునిగా తనను ఏక్రగీవంగా ఎన్నుకున్నందుకు, అలాగే మొత్తం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జర్నలిస్టుల అందరికి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కొరకు ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేవిధంగా స్థానిక నాయకులు, అధికారులు సహకరించాలని కోరారు.



## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

కోనరావుపేట(జనంసాక్షి):
కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల 2008-2009 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని.. మెమోరీస్ గుర్తు చేసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత అందరూ ఒక్క దగ్గర చేరి రాముల గుట్ట వద్ద ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ముందుగా కేక్ కట్ చేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ప్రారంభించారు.

## యువత క్రీడల్లో ముందుండాలి

**బీజేపీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ**

కోనరావుపేట(జనంసాక్షి):
బీజేపీ కోనరావుపేట మండల శాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి మిర్యాలకర్ బాలాజీని వట్టిమల్ల బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అలాగే వట్టిమల్ల గ్రామంలో జరుగుతున్నటువంటి క్రికెట్ టోర్నమెంటుకు వారి ఆహ్వానించారు. బావుసాయిపేట, చందుర్తి గ్రామాల మధ్య జరుగుతున్న క్రీడల్లో టాస్ వేసి క్రీడలు ప్రారంభించి యువత క్రీడల్లో రాణియాలని విద్యతో పాటు రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఆన్లైన్‌లో బెట్టింగులు గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడొద్దన్నారు. క్రీడల్లో కూడా యువత ముందుండాలని సమయం ఉన్నప్పుడల్లా అన్ని క్రీడల్లో కూడా యువత పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు భైరగోని సురేష్ బూతు అధ్యక్షులు జెట్టి విజేయ్ ఎడ్ల సుధాకర్ దర్శన ల శ్రీనివాస్ గుండ శ్రీకాంత్ జట్టి హనుమాన్లు వేణు గ్యార శేఖర్ దదే జలపతివట్టివల హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ..

**జిల్లా కలెక్టర్ (స్థానిక) సంస్థలు,కమిషనర్ అరుణశ్రీ..**

గోదావరిఖని, జనంసాక్షి :
ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ సూపర్ చెక్ చేయడంతో పాటు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీకై క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న వెరిఫికేషన్ తీరును పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్‌ఎసి) జె.అరుణశ్రీ పరిశీలించారు. నగర పాలక సంస్థ అధికారులతో కలిసి గురువారం 38వ డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 21, 22, 23 తేదీలలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని యాభై డివిజన్‌లలో నిర్వహించనున్న వార్డు సభల్లో లబ్దిదారుల జాబితా ప్రదర్శించి ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, రెవెన్యూ సూపరింటెండెంట్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శంకర్‌రావు తదితరులు ఉన్నారు.

## గోడ పోస్టర్ ఆవిష్కరణ..

రామగుండం, జనంసాక్షి :
ఈనెల 18న గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంధాలయంలో జరగనున్న. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సదస్సుకు చెందిన గోడ పోస్టర్ ను గురువారం రామగుండం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనిలో. ఆ సంఘం నాయకులు డీ లచ్చన్న ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్. వెంకన్న. శంకర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి అండగా వీహెచ్‌ఆర్ ఫౌండేషన్..




గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక 14వ డివిజన్ పరిధిలోని చైతన్యపురికాలనీకి చెందిన తప్పెట్ల సౌజన్య తల్లి తప్పెట్ల కమల అనారోగ్యంతో మృతిచెందారు. అలాగే గత కొంతకాలంగా సౌజన్య తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో డయాలసిస్ చికిత్సను పొందుతున్నాడు. పీజీ విద్యను పూర్తి చేసిన సౌజన్య న్యాయవాద ప్రవేశ పరీక్ష రాసి ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించింది. కానీ ఆ విద్యార్థి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అనారోగ్యంతో మంచానపడ్డ తండ్రి, పరిస్థితి చూసి, కోలాట కళాబృందంలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చిన మొత్తంతో ఎంతో కష్టపడి చదివి లాసెట్‌లో మంచి ర్యాంకు సంపాదించింది. సీటు పొందిన కూడా కళాశాలకు వెళ్ళి జాయిన్ అవ్వలేక పోయింది. ఇటీవల తన తల్లి అనారోగ్య రీత్యా మరణించింది. అదేవిదంగా సరిగా నడవలేని స్థితిలో ఉన్న తమ్ముడు ఇలా కుటుంబంలోని ప్రతి ఒక్కరి పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుతం ఆ కుటుంబ పెద్ద అనారోగ్యంతో మంచాన పడడం పోషించే తల్లి అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించడంతో ఇద్దరు చిన్నారులు అనాధలుగా మిగిలారు. కోలాట కళాబృందం సభ్యులు, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్‌రెడ్డికి ఆ కుటుంబ పరిస్థితిని వివరించగానే వెంటనే స్పందించారు. సౌజన్య తల్లి పెద్దకర్మకు 50కిలోల బియ్యంతో ఆర్థిక సాయం వెంటనే అందించాలన్నారు. అలాగే ఆ చిన్నారి కి భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన ముందుండాలని ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు. ఆయన ఆదేశంతో ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, బియ్యాన్ని, రూ.7 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కోలాట కళాబృందం కళాకారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎలాంటి అవినీతికి తావు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలి..

- గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి నిర్లక్ష్యం
- కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) : ముస్సిపాలిటీ లోని 13వ వార్డ్ లో ప్యాకేజీ - 8 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి,38 లక్షల రూపాయల అంచనాతో నిర్మించబోయే నాలుగు సీసీ రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ అన్ని రంగాల్లో సుల్తానాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. అవినీతికి తావు లేకుండా నాణ్యతతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. మరో ఆరు మాసాల్లో ఈ పనులు పూర్తవుతాయని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి పాలకులు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పట్ల సవతి తల్లి ప్రేమ చూపారని మండిపడ్డారు. ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఈ పనులు ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో పట్టణ రూపురేఖలను మార్చే అనేక అభివృద్ధి పనులను చేపడతామని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయాక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, , కిషోర్ , వేగోళం శంకర్ గౌడ్, కరుణాకర్, రాజలింగం, వలస నిలయ్య, గాదాసు రవి, నన్ను,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సిద్ధ తిరుపతి పలు పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే విజయ రమణారావు సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే విజయరమణారావు సిద్ధ తిరుపతి ఘనంగా సన్మానించారు.

# రేపు పెంచికల్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరం

- ఆర్జీ-2 ఏరియా జీఎం బి. వెంకటయ్య
- గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



యైటింక్లయిన్ కాలనీ జనవరి 16 (జనంసాక్షి) : కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట్ ఫ్రభావిత గ్రామంలో నిర్వహిస్తున్న సింగరేణి ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం బండి వెంకటయ్య అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్‌లు గ్రామ ప్రజలను కోరారు. ఆర్జీ-2 ఏరియా వకిల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్‌పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన గ్రామ ప్రజలకు ఈ నెల 18న ఉదయం 9 గంటల నుండి పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ప్రజలు హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# డ్యూటీ సమయాల మార్పును వ్యతిరేకిస్తున్న సిహెచ్‌పి కార్మికులు



యైటీంక్లయిన్ కాలని జనవరి 16 (జనంసాక్షి) : సింగరేణిలో డ్యూటీ సమయాల మార్పును వ్యతిరేకిస్తున్న ఓసీపీ-3 సీహెచ్‌పీ కార్మికులు వ్యతిరేకిస్తున్నారని గురువారం సీఐటీయూ నాయకులు సీహెచ్‌పీ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ సీహెచ్‌పీ నందు కార్మికులందరూ ఏకతాటిపై ఉండి యాజమాన్యం డ్యూటీ సమయాలు మార్పునకు ప్రయత్నిస్తున్న విషయముకై కార్మికులందరూ వ్యతిరేకిస్తున్నట్టుగా సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న సమయాలలో ఎటువంటి ఇబ్బంది లేదని కేవలం టీ బ్రేక్ సమయాన్ని ఎత్తివేయడం కొరకు ఇటువంటి అనాలోచిత నిర్ణయాలను తీసుకోవడం వలన కార్మికులు అనారోగ్య పాలయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, కార్మికులలో బిపి, షుగర్ మాత్రలు వాడేవారు ఎక్కువ ఉన్నందున సమయాల మార్పు వల్ల కార్మికులతోపాటు వారి కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఇట్టి ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు ఎస్. వెంకన్న, ప్రవీణ్ కుమార్, రాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 21న పెద్ద పల్లికి మందకృష్ణ మాదిగ రాక

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత గుండ తామస్ మాదిగ

సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) : ఏబిసిడి వర్గీకరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి అయిన హైదరాబాదులో జరిగే వేల గొంతుకలు లక్ష డప్పుల ప్రదర్శనలో భాగంగా గురువారం సుల్తానాబాద్ ఐపి గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. అందులో భాగంగానే ఈనెల 21న పెద్దపల్లికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు వారు తెలిపారు. సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ పెద్దపల్లి పర్యటనను జిల్లాలోని అన్ని గ్రామ మండల కేంద్రాల నుండి ఎమ్మార్పీఎస్ నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు కనకం శంకర్, ఉపాధ్యక్షులు అడ్లూరి గంగారాం, ఎనగందుల నాంపల్లి, సంకనపల్లి లక్ష్మణ్, కల్వల రాజు, కల్వల అంజయ్య, తిప్పారపు లక్ష్మణ్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రావణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నూతన అధ్యక్షుడు



సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) : మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు కందుల శ్రీనివాసును, ఇటీవల బిజెపి మండల అధ్యక్షులుగా నియామకం చేయడంతో, గురువారం స్థానిక ఎస్ఐ సిహెచ్ శ్రవణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఆయన వెంట కొల్లూరీసంతోష్, ఇ గురం రామస్వామి, పసీడ్ల,రాజు తదితరులున్నారు.

# సీహెచ్‌పీలోని సమస్యలను పరిష్కరించాలని జీఎంకు వినతి



యైటీంక్లయిన్ కాలని జనవరి 16 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 సీహెచ్‌పీలోని నెలకొనియున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆర్జీ -2 జీఎం వెంకటయ్య కలిసి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. సీహెచ్‌పీలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌లు, టెండాల్ ప్రమోషన్ ఇవ్వాలని, ప్రొడక్షన్ స్పెషల్ ఇన్సెంటివ్ స్కీం, బాత్రూమ్‌లో హాట్ వాటర్ గ్రేజర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఫ్లో ఫీడర్స్, ఆర్‌సీ ఫీడర్స్‌లో వెంటిలేషన్, వాటర్ డ్రెయినింగ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఫైర్‌కోల్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, సర్ఫేస్ ఐఆర్ ఫీడర్ సర్వీస్ పూర్తి కావడం వల్ల అది ప్రమాదంలో ఉందని దానిని వెంటనే మార్చాలని కోరారు. ఈ మధ్య కాలంలో సీహెచ్‌పీలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఉద్యోగులకు స్పెషల్ మాస్క్ ఇవ్వాలని, ఫీడర్స్‌లో గ్లాస్, ఏసీలు సమయానికి మార్చాలని కోరారు. ముఖ్యంగా 8వ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని నీటి సమస్యపై దృష్టి పెట్టాలని కోరడం జరిగిందన్నారు. జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ వినతి పత్రాన్ని అందించిన వారిలో సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోగుల ధర్మపురి, జనరల్ సెక్రెటరీ అక్రం, ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి , సెంట్రల్ సెక్రటరీ అనుమాండ్ల నవీన్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ చిలుముల అవినాశ్, పాషా, రమేష్, రవి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపు సంఘ ముఖ్య సమావేశం



సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) : పట్టణంలో స్థానిక వైశ్య భవన్ లో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి మున్నూరుకాపు సంఘ సమావేశం జరిగింది..ఈ కార్యక్రమంలో మున్నూరుకాపుల సభ్యత్వ నమోదు సంఘ భవనం నిర్మాణం కొరకు కార్యాచరణ ను రూపొందించారు.ఇందులో మున్నూరు కాపు కుల బాంధవులు కుటుంబ సభ్యత్వం తీసుకోవాలి అని సంఘ పెద్దలు నిర్ణయించడం జరిగింది..ఇందులో భాగంగా పలువురు పెద్దమనుషులు తమ సభ్యత్వం నమోదు చేసుకున్నారు.అదే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.ఈ కమిటీలో అధ్యక్షులు గా గాజుల రాజమల్లును,కోశాధికారులుగా అల్లం సత్యనారాయణ,కందునూరి ముత్యాలు, గౌరవ సలహాదారులు గా శ్రీగిరి శ్రీనివాస్,గాజుల అంజయ్య,వీర లక్ష్మణ్, మాడిషెట్టి సాంబయ్య,గాదం సత్యనారాయణ,అమిరిశెట్టి తిరుపతి,కార్యనిర్వహక కార్యదర్శి గా గాజుల అరుణ్ కుమార్ లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులకు సబ్ కమిటీలను ను నియమించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిరుదు రాధాకృష్ణ,సంఘ ప్రముఖులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

చొప్పదండి, జనవరి16 (జనం సాక్షి):
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో ఈ నెల 18 న నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 34 కేంద్రాలలో ఎర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ మంగతాయారు. తెలిపారు. పట్టణంలోని జవహర్ నవోద విద్యాలయంలో గురువారం 6వ తరగతిలో ఈ నెల 18 న నిర్వహించే ప్రవేశ పరీక్ష పై పరీక్ష విభాగం అసిస్టెంట్ కమీషనర్లకు ఒరియేంటేషన్ కార్యక్రమంను ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి అశోక్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మంగతయారు మాట్లాడుతూ చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో ఈ నెల 18 న నిర్వహించే ప్రవేశ పరీక్షకు 6806 మంది విదార్థులు ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు,ఉమ్ముడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షకు హజరవు విద్యార్థులు ఉదయం 10 గంటల వరకే పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని సూచించారు.విద్యార్థులు హాల్ టికెట్తో పాటు ఏదైన గుర్తింపు కార్డు తీసుకొని రావాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పోలీస్ బందోబస్త్, ఆరోగ్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి హాజరై పరీక్ష రాయాలని కోరారు.

## ప్రైవేట్ దావకానాను తనిఖీ చేసిన అధికారులు



ముస్తాబాద్ జనవరి 16( జనం సాక్షి)
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత అధికారులు ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముక్తార్ దవాఖానాను శుక్రవారం తాసిల్దార్ సురేష్, వైద్యాధికారిని గీతాంజలి క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఆసుపత్రి నిర్వహణ ధ్రువీకరణ పత్రి ప్రతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటరమణ హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కుమారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయన నేత్రాలు మరో ఇద్దరికి చూపు



యైటీంక్లయిన్ కాలని జనవరి 16 (జనంసాక్షి) : ఆయన నేత్రాలు దానం చేయడంతోపాటు మరో ఇద్దరి అంధులకు చూపునిస్తుందని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. కాలనిలోని నివాసం ఉంటున్న ఆరిగెల శ్రీనివాస్ తండ్రి లక్ష్మీనారాయణ (90) గురువారం తెల్లవారుజూమున గుండెపోటుతో మరణించారని తెలిపారు. దీంతో అతని కండ్లను దానం చేయాలని ఫౌండేషన్ సభ్యులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. వెంటనే ఫౌండేషన్ టెక్నిషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి పంపించి మాట్లాడారు. నేత్రాలు మట్టిలో కలిసిపోకుండా మరో ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించినవారవుతారని తెలిపారు. నేత్ర దాత భార్య లక్ష్మీబాయి, కుమారుడు శ్రీనివాస్-లావణ్య, అల్లుండ్లు జిల్లాల తిరుపతిగౌడ్, కొప్పుల రవీందర్, భూలక్ష్మి, సుజాతలను ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు, వెల్ది కవిత, నూక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల అధికారులతో సమావేశమైన సబ్ కలెక్టర్.. వ్యవసాయేతర భూములను గుర్తించాలి : సబ్ కలెక్టర్

పెద్ద కొడప్గల్ జనవరి 16 (జనంసాక్షి):
వ్యవసాయేతర భూములను గుర్తించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. గురువారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, తహసిల్దార్ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ పరిశీలకులు, ఏఈఓ లతో మండలంలోని వ్యవసాయేతర భూములను గుర్తించుటకు సర్వే నిర్వహించాలని, నిర్ణీత సమయంలోపు పూర్తి సర్వే వివరాలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి తోపాటు తహసిల్దార్ దశరథ్, వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, ఏఈఓ లు, సిబ్బంది ఉన్నారు.

## కుట్ట తవ్వకాలు మట్టి తరలింపు





ముస్తాబాద్ జనవరి 16( జనంసాక్షి)
ఏ ముస్తాబాద్ మండలం సేవలల్ తండా గుట్టను గుర్తుతెలియని వ్యక్తులు గత రెండు రోజుల నుండి తవకాలు చేపట్టినట్లు స్థానికులు పేర్కొన్నారు . తాసిల్దార్ కు సమాచారం అందడంతో వెంటనే సంగన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు. జెసిపిలతో హిటాచిలతో తవ్వకాలు చేపట్టినట్లు గుర్తించారు మట్టి తరలించి రెండు టిప్పలను గుర్తించారు గుట్టలను ఎవరు తాగుతున్నారు. వాని గురు వారిని గుర్తించి వారిపై చట్టరితే చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ భూముల నుండి మట్టి తవ్వితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందజేత

చొప్పదండి, జనవరి16ః(జనం సాక్షి):
పట్టణంలో నివాసం ఉంటున్న నిరుపేద జాగీరు రాజయ్య ( 70 ) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియ లకు రూ.5వేలు ఆర్థిక సహాయం రామకృష్ణ సేవాసమితి సభ్యులు అందజేశారు. రామకృష్ణ సేవాసమితి సభ్యులను సంప్రదించగా దాత బొల్లం ప్రవీణ్ ( ప్రభుత్వ ఉపాధ్యాయులు )స్పందించి అంత్యక్రియలకు రూ. 5వేలు అందజేసినట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన బొల్లం ప్రవీణ్, నిరుపేదల అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఇతర దాత లందరికీ పేరుపేరునా రామకృష్ణ సేవాసమితి సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారం, సభ్యులు పడకంటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పెరుమండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి రామకృష్ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.





## మాజీ సర్పంచ్ వేణు సేవలు అమూల్యమైనవి

చిగురుమామిడి, జనవరి 16(జనంసాక్షి)
చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ చెప్యాల వేణు గౌడ్ గత మూడు రోజుల క్రితం హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ బీసీ నాయకుడు గుండెపోటుతో అకాల మరణం చెందారని తెలిసి బీఎస్పీ పార్టీ పక్షాన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవాబ్ పేట గ్రామ అభివృద్ధికి వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. వారి కుటుంబానికి బిఎస్పి పార్టీ పక్షాన అండగా ఉంటామని, రైతు భీమా ఇన్సూరెన్స్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు వెంటనే వారి కుటుంబానికి ఇచ్చే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు వేల్పుల రాజు, ఎలగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తహశీల్దర్ స్వరూప రాణి



చిగురుమామిడి, జనవరి 16 (జనం సాక్షి)
చిగురుమామిడి మండలం నూతన డిప్యూటీ తహశీల్దర్ గా భూ సేకరణ విభాగ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ తాడ స్వరూపారాణి గురువారం రోజున అధికార బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన పార్థసారథి దళిత రైతుపై దాడి చేసిన నేపథ్యంలో ఇల్లంతకుంట మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో స్వరూపారాణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకే



ముస్తాబాద్ జనవరి 16 (జనంసాక్షి) ముస్తాబాద్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బీరయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారులకు కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలో లబ్ధిదారుల ను గుర్తించి ఆ గ్రామాలలో గ్రామసభ నిర్వహించాలని, మండల ప్రత్యేక అధికారి కె. లత అన్నారు సందర్భంగా మాట్లాడుతూ. ఈనెల 26 నుంచి నూతనంగా ప్రభుత్వం నాలుగు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వాటి విధివిధానాలను వివరించారు ఈ నెల 20 వరకు పరిశీలించి 21 నుంచి 24 వరకు గ్రామసభ నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని పంచాయితీ కార్యదర్శులను ప్రత్యేక అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్ సురేష్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి రవీంద్ర కుమార్, వ్యవసాయ అధికారి అనూష, ఏపీవో ఆనంద్ కుమార్, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మండల కన్వీనర్



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన న్యాయవాది మహ్మద్ శభానా ఆధ్వర్యం లో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం కమాన్ పూర్ అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.